# యెరూషలేములోని యూదులకు దేవుని సువార్త ప్రకటన కార్యక్రమము

## (God's Evangelism Program for the Israelites in Jerusalem)

సంక్షేపము: అపొ. కార్య. 1:1-6:7.

| | |
|---|---|
| పాత్ర.<br>పాత్రలు గమనించుటకు ఎడమ నుంచి కుడికి చదవండి. తరువాత ప్రవచనము క్రియలో వారి పాత్రను అర్థము చేసుకొనుటకు క్రిందికి చదవండి. ప్రవచనము | |
| **దేవుడు, యేసు యొక్క తండ్రి. 1:4**<br>తండ్రి తన అధికారమును బట్టికాలము, తేదీలను నిర్ణయించెను. 1:7<br>సిలువలో యేసుని మరణము దేవుని ఉద్దేశమును బట్టి నిర్ణయించబడెను. 1:23, 4:28 | **యేసుక్రీస్తు,**<br>**ప్రభువుమరియు రక్షకుడు.**<br>**2:36**<br>**అధిపతి**<br>**మరియు రక్షకుడు. 5:31** |
| ప్రవచనము<br>అంత్యదినములను గూర్చిసమూయేలు నుండి ప్రవక్తలు ముందుగా ప్రవచించెను. 3:24<br>యోవేలు ప్రవక్త ద్వారా పరిశుద్ధాత్మనను గ్రహించెదనని దేవుడు చెప్పెను. అపొ. కార్య. 2:17-21 చూడుము. | ప్రవచనము<br>దేవుని పరిశుద్ధుని యొక్క పునరుత్థానముమరియు పట్టాభిషేకమును గూర్చి దావీదు ప్రవచించెను. 2:30<br>నావంటి ప్రవక్త వచ్చునని మోషే చెప్పెను. 3:22<br>దేవుడు అబ్రాహాముతో నిబంధనలను చేసెను తన సేవకుడైన యేసు ద్వారా అవి నెరవేర్చబడెను 3:25,26 |

| | |
|---|---|
| చర్య<br>యేసు తన పరిచర్యను ప్రారంభించిన తరువాత పరిశుద్ధాత్మ తనకు సహాయము చేసెను.<br>తర్వాత ఆయన అపొస్తలులకు సహాయము చేసెను. (లూకా 4:1, 24:25) దేవుని చేత ఎన్నుకొనబడిన శిష్యులతో కూడ ఆయన పనిచేసెను. 4:31, 6:3<br>చివరికి,మారుమనస్సుపొందిబాప్తిస్మము పొందిన విశ్వాసులతో సహవాసము చేయుటకు సహాయపడుటకు పరిశుద్ధాత్మ వచ్చెను.<br>2:38,39, 5:32<br>అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడు యెరూషలేములో పేతురు యోహానులు యేసును బోధించ గలుగుటకు సహాయ పడునట్లు కుంటి వానిని స్వస్థపరచుట ద్వారా యేసుని మహిమ పరచెను. 3:13 | చర్య<br>నజరేయుడైన యేసు మరణము నుండి పునరుత్థానుడై పరమున కెత్తబడెను.<br>ఆయన దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడెను. 1:91; 2:24, 33<br>కుదురుబాటు కాలములు వచ్చువరకు యేసు పరలోక నివాసియైయుండుట అవశ్యకము. 3:21. దేవుడు వాగ్దానము చేసినది నెరవేర్చెను. 3:18 |

| | |
|---|---|
| **పరిశుద్ధాత్మ** ప్రజలతో మాట్లాడెను. తన రాజ్యములో యేసుకు సహాయపడెను. సిలువలో యేసు మరణము దేవుని ఉద్దేశమును బట్టి నిర్ణయించబడెను. 2:23; 4:28 | **అపొస్తలులు:పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందిరి. 1:5; 2:4** యేసుని ఆదేశములను పొందుటకు, అర్థము చేసికొనుటకు, మరియు వేరే భాషలు మాట్లాడుటకు శక్తి పొందిరి. పెంతెకొస్తను పండుగను ఆచరించుటకు భక్తిగలయూదులు అనేక దేశముల నుండి యెరూషలేమున కొచ్చిరి. తమ సొంత భాషలతో అపొస్తలులు మాట్లాడుటవినిరి. 2:5-11.అపొస్తలులు అనేక అద్భుతములు, మహాత్కార్య ములు చేసిరి. 5:12 |
| ప్రవచనము<br>దావీదు నోటి ద్వారా ఆయన పలికెను. 1:16<br>యూదాను గూర్చి దావీదు మాట్లాడెను, 1:20. అపొ. కార్య. 2:17-21 చూడుము. | ప్రవచనము<br>అపొస్తలుల అధికారము; లూకా 12:12; 24:25; యోహాను 16:12-15; 20:22 చూడుము.<br>దావీదు అన్యుల అల్లరిని గూర్చిమరియు ప్రజల వ్యర్థమైన ఆలోచనల గూర్చి మాట్లాడెను, 3:25. యేసు దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించినప్పుడు, అలాగే అపొస్తలులు యెరూషలేములోని యూదులకు ప్రకటించినపుడు ఈఅల్లరి జరిగెను. 4:23-31 |
| చర్య<br>యూదా ఇస్కరియోతు స్థానములో మత్తీయ అపొస్తలుల పరిచర్య కొరకు నియమింపబడెను. 1:23 -26 | చర్య<br>“రక్షణపొందినవారితో” ప్రభువు మూడు వేల మందిని చేర్చెను. 2:47 |

సంఖ్య ఐదువేలకుపెరిగెను. తరువాత వేగముగా పెరుగుచుండెను. 4:4; 5:14; 6:1. యాజకులనేకులు విశ్వాసమునకు లోబడిరి. 6:7. ప్రధాన యాజకుడు, ధర్మశాస్త్రోప దేశకులు, సద్దూకయ్యులు పరిసయ్యులు, మహాసభవారు (4:5,6; 5:17,27,34). యేసే క్రీస్తుని బోధించినప్పుడు మరియు మృతుల పునరుత్థానమును గూర్చి బోధిం చినప్పుడు అపొస్తలులను బెదరించి కొట్టించిరి. 4:2, 8-12, 33; 5:40. వారు స్తెఫనును చంపిరి. హింస చేత చెదరకొట్టక మునుపు సంఘ సభ్యుల నేకులు సహ వాసము కలిగి, ఆరాధించుచు వాక్యము నేర్చుకొనుచు యెరూషలేములో ఉండిరి. 2:42-47, 8:1. వారి జీవనశైలిలో శిష్యులు తమ ధననిధి నుండి ఆర్థిక సహాయము చేయుచుండిరి. కొందరైతే తమ చరస్థిరాస్తులను అమ్మి ఆ డబ్బును అపొస్తలుల పాదముల యొద్ద పెట్టిరి. 4:34-37,అననీయ, సప్పీరాలు పరిశుద్ధాత్మకు అబద్ధము చెప్పి మరణించిరి. 5:1-11, సంఘమంతటికి భయము కలిగెను.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. యెరూషలేములోని ఇశ్రాయేలీయుల కొరకైన దేవుని సువార్తీకరణ కార్యక్రమము యొక్క ఈ సంక్షేపములో, మనము దైవత్వములోని ప్రతి వ్యక్తి యొక్క చర్యను మనస్సునందుంచుకోవాలి.
   ఎ. ఈ కార్యక్రమము జరిగేలా కాలమును నిర్ణయించినది ఎవరు?
   బి. సిలువ పైన యేసు మరణము కొరకైన ఉద్దేశమును ఎవరు స్థాపించారు?
   సి. ఈ అంత్యదినముల సమయమును గూర్చి ఎవరి ద్వారా దేవుడు మాట్లాడటం ప్రారంభించాడు?
   డి. ప్రవక్తయైన యావేలు అంత్యదినములను గూర్చి ప్రవచించెను. అతని ప్రవచనంతో పాటు వచ్చిన ప్రత్యేక ఆశీర్వాదము ఏమిటి?
2. యేసుక్రీస్తు.
   ఎ. ఇశ్రాయేలీయులు మెస్సీయా (గ్రీకు, క్రీస్తు) కొరకు ఎదురు చూస్తుండిరి. ఏ భావంలో ఆయన ప్రభువని పిలువబడెను?
   బి. క్రైస్తవుల ప్రభువు ఇప్పుడు నెరవేర్చుచుండిన రెండు పాత్రలు ఏమిటి?
   సి. మోషేచే ఇవ్వబడిన పాత్రను యేసు ఎలా నెరవేర్చెను?

డి. పాత నిబంధనలో వ్యక్తులతో దేవుడు చేసిన ఇప్పటికీ కొనసాగుతున్న రెండు నిబంధనలను పేర్కొనండి.

3. క్రింద పరిస్థితులలో పరిశుద్ధాత్ముడు తన శక్తిని ఎలా కనుపరుస్తాడు:

ఎ. సంభాషణ ప్రదేశములో; అంటే ఒకే భాషను వర్తమానికుడు మరియు శ్రోతలు అర్థం చేసుకోని ప్రదేశము?

బి. ఉపదేశకుల కొరకు శ్రోతలను వృద్ధి పొందింపచేసే ప్రదేశములో?

సి. ప్రకటించబడిన వర్తమానము?

డి. దేవుని పిల్లలతో పాటు ఉన్న ఆయన సహవాసమందు?

4. అపొస్తలులు.

ఎ. అపొస్తలులు పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందినప్పుడు వారికి ఏమి జరిగిందో మీ అవగాహనను తెలియజేయండి.

బి. అపొ.కార్య. 6:5 లో లూకా పేర్కొనినట్లుగా ప్రజలతో పరిశుద్ధాత్మ పనిచేసిన విధానము పరిశుద్ధాత్మచేత అపొస్తలుల బాప్తిస్మమునకు ఎలా వ్యత్యాస మైనది?

సి. ఒక అపొస్తలుని అధికారము అనేది ఒక సంఘ పెద్ద అధికారమునకు ఎలా వ్యత్యాసమై యుండెను?

డి. అపొస్తలుల కార్యములలోని మొదట ఆరు అధ్యాయాలలో “అన్యుల అత్యధిక కోపం” ఎలా కనిపించింది?

ఇ. యూదా నాయకుల అధిక కోపము ఎంత మేరకు భౌతిక ద్వేషమునకు దారి తీసింది?

ఎఫ్. లూకా లెక్క పెట్టడం ఆపడానికి ముందు సంఘం యొక్క సంఖ్యాపరమైన అంకె ఎంత?

జి. రక్షించబడిన వారి జాబితాకు చేర్చబడిన యూదా మనుష్యుల సంఖ్యను ప్రస్తావించటం ప్రాముఖ్యమని లూకా భావించాడు. వారు ఎవరు?

హెచ్. సువార్తీకరణ మరియు మారు మనస్సు పొందిన పాపుల బాప్తిస్మము యొక్క చర్యతో పాటు, విశ్వాసులు చేయవలసిన మరికొన్ని ఇతర చర్యలు ఏమిటి?

ఐ. అపొస్తలుల చేత తెలయజేయబడిన ఉపదేశ క్రమమునకు విధేయులైన యెరూషలేముకు బయటి యూదులు క్రీస్తు నందు తమ నూతన సహోదరీ సహోదరులతో వారెలా ఉండ గలిగారో వివరించండి?